## క్లుప్తంగా

### చిన్నారులకు అన్నప్రాసన

నిజాంసాగర్: మండలంలోని ఆరేడ్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల బరువులు, ఎత్తుల కొలతలు తీశారు. చిన్నారుల ఎదుగుదల, బరువుల పెంపునకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లులకు ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ ఎలిజబెత్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు బండారి సునీత, బట్టు సునీత, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, మైశకల, ఆశావర్కర్లు రుక్మిణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఏటీసీలో 100శాతం అడ్మిషన్లు

బిచ్కుంద: మండల కేంద్రంలోని ఐటీఐ కళాశాలను అడ్వాన్స్ టెక్నాలజీ (ఏటీసీ) సెంటర్‌గా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. ఆరు కోర్సులకు 172 సీట్లు కేటాయించారు. వంద శాతం అడ్మిషన్లు భర్తీ అయ్యాయ ని ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ తెలిపారు. గత 10 రోజుల నుంచి గ్రామాల్లో విద్యార్థులకు ఏటీసీ కో ర్సులపై అవగాహనకల్పించడంతో అడ్మిషన్ల కోసం విద్యార్థులు ఆసక్తి చూపినట్లు పేర్కొన్నారు. త్వర లో శిక్షణ తరగతులు ప్రారంభిస్తామని అన్నారు.

### గ్రామ పంచాయతీ తనిఖీలు

బిచ్కుంద: మండలంలోని బండారెంజల్, గోపన్‌పల్లి, చిన్నదేవాడ జీపీలను ఎంపీడీవో గోపాల్ శనివా రం సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. వైకుంఠధామం, కంపోస్టు షెడ్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సేకరించిన పొడి, తడి చెత్తను డంపింగ్ యార్డులకు త రలించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. వైకుంఠధామంలో కరెంటు, నీ టి వసతి ఉండేలా చర్యలు తీసుకువాలన్నారు. ఆ యన వెంట జీపీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

### బీడీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని సిరిసిల్లారోడ్‌లో ఉన్న బీడీ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీడీ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కార్మిక శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్మికులను శ్రమను దోపిడీకి గురి చేస్తున్నారని వివరించారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కర్రోల్ల సత్యం, శ్రీహరి పాల్గొన్నారు.

### నేడు చేప పిల్లల పంపిణీ

కామారెడ్డి రూరల్: వంద శాతం సబ్సిడీపై 50 శాతం చేప పిల్లల వితరణ కార్యక్రమం నియోజకవర్గాల వారిగా నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆదివారం తాడ్వాయి మండలం తాడ్వాయి గ్రామంలోని శబరిమాత కుంటలో చేప పిల్లల పంపిణీని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు చేతుల మీదుగా చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### పరీక్షల ఫీజు నోటిఫికేషన్ విడుదల

బాన్సువాడ రూరల్: మండలంలోని శ్రీరాం నారాయణఖేడియా ప్రభుత్వ డిగ్రీకళాశాలలో డిగ్రీ ఫస్టియర్ పరీక్ష ఫీజు నోటిఫికేషన్‌ను ప్రిన్సిపాల్ వేణుగోపాలస్వామి శనివారం విడుదల చేశారు. ఈనెల 8లోపు పరీక్షల ఫీజు చెల్లించాలని, రూ.100 అపరాధ రుసుముతో ఈనెల 11 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం ఉందన్నారు.

### ధాన్యం రాశుల పరిశీలన



బాన్సువాడ రూరల్: మండలంలోని తాడ్కోల్ కొనుగోలు కేంద్రంలో వరిధాన్యం రాశులను ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు శనివారం పరిశీలించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు, నాయకులు ఉన్నారు.

### కొనుగోలు కేంద్రంలో తూకం ప్రారంభం

లింగంపేట: మండలంలోని భవానిపేటలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకాలను ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ ప్రారంభించారు. తూకం ప్రారంభం కావడంతో రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తూకానికి తరలించాలని కోరారు. ఆయన వెంట గ్రామస్తులు, రైతులు ఉన్నారు.

### చేపపిల్లల విడుదల

బాన్సువాడ రూరల్: మండలంలోని తాడ్కోల్ గ్రామ చెరువులో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు స్థానిక నాయకులతో కలిసి సబ్సిడీ చేప పిల్లలను శనివారం వదిలారు. ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ ఇస్తున్న చేపల విత్తనాలను మత్స్యకార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బల్దియాపై కాషాయ జెండా ఎగరాలి

- అన్ని వార్డుల్లో బీజేపీ కౌన్సిలర్ల గెలుపునకు కృషి చేయాలి
- కార్యకర్తలతో ఎమ్మెల్యే కె వెంకట రమణారెడ్డి




జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేవీఆర్

కామారెడ్డి టౌన్ : రాబోయే ఎన్నికల్లో కామారెడ్డి బల్దియాపై కాషాయ జెండా ఎగరాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పట్టణ కార్యకర్తలకు సూచించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పట్టణంలోని 49 వార్డుల్లో బీజేపీ కౌన్సిలర్ల విజయానికి ప్రతీ కార్యకర్త పని చేయాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపు ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, కుంటా లక్ష్మారెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, నరేందర్, నాయకులు సంతోష్, వేణు, ప్రతాప్, శ్రీకాంత్, నేహల్, రవీందర్, రాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు ప్రక్రియ ప్రారంభమయ్యేలా చూస్తా

దోమకొండ: వడ్ల కొనుగోలు ప్రక్రియ మరో రెండు రోజుల్లో ప్రారంభమయ్యేలా చూస్తానని, రైతులు ఎలాంటి దిగులు చెందొద్దని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అకాల వర్షాల వల్ల రైతులకు కలిగిన ఇబ్బందుల గురించి కలెక్టర్‌తో మాట్లాడినట్లు తెలిపారు. సోమవారం నుంచి అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయన్నారు. రైతులకు తాను అండగా ఉంటానన్నారు. నరేందర్ రెడ్డి, మద్దురి భూపాల్‌రెడ్డి, కంది మనోజ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

### మధ్యాహ్న భోజనం బాగుందా..



మాచారెడ్డి: మధ్యాహ్న భోజనం బాగుందా.. ఉపాధ్యాయులు పాఠాలు బాగా చెబుతున్నారా అని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మండలంలోని భవానీపేట తండాలో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తండాలోని ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని అన్నారు.

### ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ



దోమకొండ: మండల కేంద్రంలోని 30 పడకల క్లస్టర్ ఆస్పత్రిని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఆస్పత్రి పరిసరాలు, అందుతున్న సేవలు, రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆయన వెంట నరేందర్, లక్ష్మారెడ్డి, మద్దురి భూపాల్‌రెడ్డి, కంది మనోజ్‌కుమార్, నాయకులు ఉన్నారు.

**సభ్యత్వ నమోదులో తెలంగాణ ముందంజ**

బీబీపేట: బీజేపీ సభ్యత్వ నమోదులో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని ఎమ్మెల్యే రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ భవనంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లాలో బీజేపీ సభ్యత్వం గతంతో పోలిస్తే రెట్టింపు అయ్యిందని అన్నారు. అలాగే క్రియాశీల సభ్యులు కూడా గణనీయంగా పెరిగారని అన్నారు. కార్యక్రమంలో బట్టుపల్లి రంజిత్ గౌడ్, పోసు శివకుమార్, నక్కరాజు, లింగాల రాజగౌడ్, పిడుగు శ్రీనివాస్, అల్లం ప్రవీణ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ‘హైస్కూల్ టీచర్లకు సర్వే బాధ్యతలు ఇవ్వాలి’



కామారెడ్డిలో మాట్లాడుతున్న రమేశ్‌కుమార్‌గౌడ్



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

కామారెడ్డి అర్బన్: కులగణన సర్వేను కేవలం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు కేటాయించాలని ప్రైమరి స్కూల్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ రమేశ్‌కుమార్ గౌడ్, పందిరి రాజేశ్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కులగణన సర్వే కేవలం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో చేయించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు కేటాయిస్తే కొంత పనిభారం తగ్గి విద్యార్థులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

కామారెడ్డి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుల గణన కుటుంబ సర్వేకు ప్రాథమిక పాఠశాల సిబ్బందిని మాత్రమే కేటాయించడం సరైంది కాదని తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నరేందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సర్వే కోసం సగం పూట బడులు పెట్టడం సరికాదని, దీంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. హైస్కూల్ ఉపాధ్యాయులకు సైతం సర్వే పనులు అప్పగించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలయ్య, ప్రవీణ్, రాజేశ్, అనిల్, శ్యామ్, రత్నం పాల్గొన్నారు.

### చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం



కామారెడ్డి అర్బన్: తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సబ్బని కృష్ణహరిని పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ శనివారం సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు గడ్డం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు



తాడ్వాయి: రైతులు తమ పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సింగిల్ విండో చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, నందివాడ, కృష్ణాజివాడి గ్రామాల్లో శనివారం సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ధర్మారెడ్డి, కార్యదర్శి నర్సింలు, డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### ఆలయ కమిటీ ఎన్నిక



లింగంపేట: మండల కేంద్రంలోని మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎల్లమ్మ ఆలయంలో అన్ని కుల సంఘాల పెద్దలతో సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దూరిశెట్టి అశోక్, ఉపాధ్యక్షుడిగా ఆకుల సంగయ్య, ప్రధాన కార్యదర్శిగా కొడ రవీందర్, సహాయ కార్యదర్శిగా రాజారాం బాలయ్య, కోశాధికారిగా గుజ్జరి మారుతి, కార్యవర్గ సభ్యులుగా ఆయా కుల సంఘాల పెద్దలు ఎన్నికయ్యారు.

### సీఎంకు విద్యార్థుల కృతజ్ఞతలు




కామారెడ్డి టౌన్: ప్రభుత్వ హాస్టళ్ల విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచినందుకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డికి జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు వినూత్నంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంగ్లిష్‌లో థాంక్యూ ఆకారంలో ప్రదర్శన చేశారు.

### భవనం నిర్మాణం పూర్తయ్యేదెన్నడో..

నస్రుల్లాబాద్: మండలంలోని లింగంపల్లిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల కోసం ప్రారంభించిన భవనం అర్ధంతరంగా నిలిచి పోయింది. గత మూడేళ్ల క్రితం నిధులు మంజూరు కాగా భవన నిర్మాణ పనులు ప్రారంభించినా ఇప్పటికి పిల్లర్ల వద్దే కొనసాగుతోంది. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని భవనం పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకుంది



భిక్కనూరులో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ



రేషన్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న షబ్బీర్ అలీ

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

భిక్కనూరు: తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకొని అప్పులమయం చేసిందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మండల కేంద్రంలో కర్నాల శ్రీనివాస్‌కు మంజూరైన రేషన్ దుకాణాన్ని శనివారం ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తోందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, ఎడ్లరాజిరెడ్డి, బల్యాల సుదర్శన్, సుధాకర్‌రెడ్డి, లింబాద్రి, మోహన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, నీల అంజయ్య, గంగళ్ల భూమయ్య, సిద్దాగౌడ్, నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అందజేశారు. నియోజకవర్గంలో సుమారు 300 మందికి నిధులు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**వచ్చే నెల నుంచి పేదలకు సన్న బియ్యం**

కామారెడ్డి టౌన్: రేషన్ దుకాణాల ద్వారా వచ్చే నెలలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. జిల్లా కేంద్రంలోని సైలానీ బాబా కాలనీలో నూతనంగా మంజూరైన రేషన్ దుకాణాన్ని శనివారం ప్రారంభించారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. త్వరలో ఇంటింటికి సమగ్ర సర్వే నిర్వహించి రేషన్‌కార్డు లేని వారికి రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పండ్ల రాజు, బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, సందీప్, షేరూ, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట





పెద్దమల్లారెడ్డిలో అవగాహన కల్పిస్తున్న ట్రాన్స్‌కో ఎస్ఈ రమేశ్ బాబు, పొందుర్తిలో..

భిక్కనూరు/ రాజంపేట/ రామారెడ్డి: టీజీఎన్‌పీడీసీఎల్ విద్యుత్ అధికారులు పొలం బాట పట్టారు. భిక్కనూరు, రాజంపేట, రామారెడ్డి మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించి రైతులతో కలిసి పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. రైతులు వ్యవసాయబావుల వద్ద విద్యుత్ జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ట్రాన్స్‌కో ఎస్ఈ రమేశ్‌బాబు అన్నారు. భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డిలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఇనుప స్టార్టరు బాక్స్‌లను తొలగించి ప్లాస్టిక్ బాక్స్‌లను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఈ రైతులకు సూచించారు. కార్యక్రమంలో డీఈలు కల్యాణ చక్రవర్తి, నాగరాజు, ఏడీఈ సుదర్శన్‌రెడ్డి, ఏఈ సంకీర్తులు పాల్గొన్నారు.

రాజంపేట మండలంలోని పొందుర్తి, శివాయిపల్లి గ్రామాల్లో విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమాలు చేపట్టారు. విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఏడీఏ సుదర్శన్‌రెడ్డి, ఏఏఈ నాందేవ్, విజయ్ భాస్కర్, రైతులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

రామారెడ్డి మండలంలోని పోసానిపేటలో విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ రమేశ్ బాబు రైతులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళ్యాణ్ చక్రవర్తి, నాగరాజు, నరేశ్, లక్ష్మీనరసింహ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### సర్వేకు ప్రజలు సహకరించాలి



కామారెడ్డి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుల గణన కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామిని సుదర్శన్ నేత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం పట్టణ అధ్యక్షుడిగా సామల బాలనర్స య్య, ప్రధాన కార్యదర్శిగా అల్వాల గోపాల్, కార్యదర్శిగా చంద్రమౌళి, సహాయ కార్యదర్శిగా దినేశ్‌లను ఎన్నుకుని వారికి నియామకపత్రాలను అందజేశారు. జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్, రాజయ్య, మంజుల, రాజేందర్, నర్సింలు, శ్రావణ్‌కుమార్, అఖిల్ పాల్గొన్నారు.

### తూకాలను అడ్డుకున్న రైతులు



సదాశివనగర్: మండల కేంద్రంలో ధాన్యం తూకాలు చేస్తున్న అధికారులను రైతులు శనివారం అడ్డుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి పదిహేను రోజులు గడుస్తున్నా ఇప్పుడు వచ్చి తూకాలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే మిల్లులకు తరలిస్తేనే తూకాలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆదరాబాదరగా కొనుగోళ్లను ప్రారంభించిన ప్రభుత్వం, తూకాలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. తూకం చేసిన వడ్ల సంచులను కేంద్రం నుంచి మిల్లులకు తరలించేటట్లు ఉంటేనే తూకాలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో రంగనాథ్‌రావు, మండల ప్రత్యేకాధికారి, జడ్పీసీఈవో చందర్ నాయక్, తహసీల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో సంతోష్‌కుమార్ ఉన్నారు.

### స్పెషల్ టీచర్‌గా సంజీవ్‌కుమార్

లింగంపేట: మండలంలోని నల్లమడుగు గ్రామానికి చెందిన కొండ సంజీవ్‌కుమార్ స్పెషల్ టీచర్‌గా ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం 2024లో నిర్వహించిన స్పెషల్ డీఎస్సీలో కొండ సంజీవ్‌కుమార్ 52.63 మార్కులు సాధించి ఎస్సీ కేటగిరీలో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించాడు. స్పెషల్ టీచర్లు కొంత మంది కోర్టుకు వెళ్లగా 15 రోజులు ఆలస్యమైంది. కోర్టు తీర్పు వీరికి అనుకూలంగా రావడంతో శనివారం డీఈవో రాజు జాయినింగ్ ఆర్డర్ ఇచ్చారు. బీబీపేట మండలంలోని తిమ్మయ్యగారి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విధుల్లో చేరాడు. గ్రామస్తులు ఆయనను అభినందించారు.

## సంక్షిప్తం

**మహాసభను విజయవంతం చేయాలి**

మాచారెడ్డి: కామారెడ్డి పట్టణంలో ఆదివారం నిర్వహించే ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బట్ట రమేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాసభకు వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు. సభను ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

**తాడ్వాయిలో టీఎన్జీవో సభ్యత్వ నమోదు**

తాడ్వాయి: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట శనివారం టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఎన్జీవో కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, కామారెడ్డి రూరల్ తాలూక అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని సభ్యత్వ నమోదు చేయించారు.

**బీఎస్పీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి**

ఎల్లారెడ్డిరూరల్: బీఎస్పీ సభ్యత్వ నమోదును పార్టీ నాయకులు విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా అన్నారు. ఎల్లారెడ్డిలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి**

ఎల్లారెడ్డి: పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని టీపీసీసీ ఎక్స్ అఫీషియో సభ్యుడు డాక్టర్ విద్యాసాగర్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డిలో ఆయన పట్టభద్రులనుద్దేశించి మాట్లాడారు. పట్టభద్రులు సమర్థవంతుడైన నాయకుడిని ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, రిటైర్డు ఉపాధ్యాయుడు కిష్టయ్య పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక**

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని సాతెల్లి గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం శనివారం ఎన్నికైంది. గ్రామంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ తెలిపారు. అధ్యక్షుడిగా సాయిలు, ఉపాధ్యక్షుడిగా చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా సాయిలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కృపానందం, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

**కళాశాలకు భవనం కేటాయించాలి**

బీబీపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం శాశ్వత భవనాన్ని కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే కేవీఆర్‌కు విద్యార్థులు శనివారం వినతిపత్రం అందజేశారు. భవనం కోసమే కాకుండా సిబ్బంది కోసం కూడా కలెక్టర్‌తో మాట్లాడి ప్రయత్నిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**సమగ్ర సర్వే తాత్కాలికంగా నిలుపుదల**

బిచ్కుంద: ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేను తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని ఎంపీడీవో గోపాల్ అన్నారు. గ్రామాల్లో చేపడుతున్న సర్వేను చేయవద్దని అధికారులకు ఆదేశాలు వచ్చాయన్నారు. ఈ నెల 6 నుంచి తిరిగి ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలని సూచించడం జరిగిందన్నారు.

**దోమకొండ పంచాయతీ అధికారిగా యాదగిరి**

దోమకొండ: మండల పంచాయతీ అధికారిగా యాదగిరి శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పిట్లం నుంచి దోమకొండకు బదిలీపై వచ్చారు. గతంలో దోమకొండలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన యాదగిరి అనంతరం పదోన్నతి పొందారు. ప్రస్తుతం ఇన్‌చార్జి అధికారిగా భిక్కనూరు మండలం బస్వాపూర్ పంచాయతీ కార్యదర్శి దయాకర్ విధులు నిర్వహిస్తున్నారు.

**షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి**

లింగంపేట: రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. రైతులు వరి కోతలు కోసి నెల రోజులు కావస్తున్నా ప్రభుత్వం తూకం ప్రారంభించక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఇకనైనా కాంటాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నాయకులు భాస్కర్, సాయిలు, రమేశ్, రైతులు ఉన్నారు.

**రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**

లింగంపేట: మండలంలోని పొల్కంపేటలోని పల్లె దవాఖాన వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు కార్యదర్శి అశ్వక్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగరాజు, అజయ్‌గౌడ్, సాజీద్, శ్రీనివాస్, సంజీవరెడ్డి, చంద్రయ్య, రాజమౌళి, రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

**నియామకం**

భిక్కనూరు: వికలాంగుల హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన బైండ్ల భూపతి ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ శనివారం నియమాక పత్రాన్ని భూపతికి అందజేశారు. వికలాంగుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని, సంఘం అభివృద్ధికి పాటుపడుతానని భూపతి అన్నారు.

**అవినీతికి పాల్పడితే చర్యలు**

లింగంపేట(ఎల్లారెడ్డి): అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నాయబ్ తహసీల్దార్ సంఘమేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
అవినీతికి పాల్పడే వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం అవినీతి అంతానికి కృషి చేస్తామని ప్రమాణం చేశారు. కార్యక్రమంలో ఐవోబీ బ్యాంక్ మేనేజర్ రాజేందర్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆలయాల్లో పూజలు**

తాడ్వాయి/ నస్రుల్లాబాద్: తాడ్వాయి మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు సిద్ధిరాంరెడ్డి, గంగారాం, రాజాగౌడ్, రాంచంద్రం, రాజిరెడ్డి, శివుడు, సంగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్ మండలంలోని మైలారంలో ఉన్న రాజరాజేశ్వరి ఆలయం, దుర్కిలో ఉన్న సోమేశ్వర ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

## కార్తీక ఆకాశదీపంతో విశేష శుభాలు

కామారెడ్డి అర్బన్/ కామారెడ్డి రూరల్: కార్తీక మాసంలో ఆకాశ దీపం వెలిగించడం ఎన్నో శుభాలను కల్గిస్తుందని వేద పండితుడు జి ఆంజనేయ శర్మ అన్నారు. కార్తీక మాసం తొలిరోజు సందర్భంగా స్థానిక సంకష్టహర గణపతి ఆలయంతో పాటు శ్రీశారదామాత, శ్రీవిశ్వనాథేశ్వరస్వామి, దేవునిపల్లి శ్రీవీరవెంకట రమాసత్యనారాయణ స్వామి ఆలయాల్లో శనివారం సాయంత్రం ఆకాశదీపం వెలిగించి విశేష పూజలు చేశారు. శ్రీ సరస్వతీ మాత ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా భక్తులు కార్తీక దీపం వెలిగించారు. కార్తీక మాసం మొదటి రోజు సందర్భంగా ఆలయ నిర్మాత విఠల్ పటేల్ కరుణశ్రీ దంపతులచే ఆకాశ దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు దత్తాత్రిశ ర్మ, సురజ్‌పాండే ఆధ్వర్యంలో అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు చేశా రు. కార్యక్రమంలో కోలాల సిద్ధాగౌడ్, మహేశ్, రాములు పాల్గొన్నారు.